## జడ్పీటీసీ దంపతులకు సన్మానం



జడ్పీటీసీ దంపతులను సన్మానిస్తున్న మోరంపల్లిబంజర్ గ్రామస్తులు

సారపాక, ఆగస్టు 11: ఐదేళ్లపాటు జడ్పీటీసీగా చేసి ప్రజాసేవలో ఉన్న జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత దంపతులను మండలంలోని మోరంపల్లిబంజర్ గ్రామస్తులు ఆదివారం సన్మానించారు. జడ్పీటీసీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో గ్రామస్తులు మాట్లాడారు. అనంతరం జడ్పీటీసీ శ్రీలత మాట్లాడుతూ ప్రజల ఆశీస్సులతో మండలాన్ని ఎంతో అభివృద్ధి చేశానన్నారు. కార్యక్రమంలో కైపు ఖగేందర్‌రెడ్డి, బత్తుల రామకొండారెడ్డి, పేరం రామిరెడ్డి, కైపు నాగిరెడ్డి, చేతుల పెద్దవీర్రాజు, మూల లక్ష్మీరెడ్డి, గంటా రమేశ్, ఆవుల మహేశ్‌రెడ్డి, కామిరెడ్డి సంజీవరెడ్డి, శెనగా అప్పారావు, గంగుల చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



వేడుకల్లో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

పాల్వంచ, ఆగస్టు 11 : పాల్వంచ పట్టణంలోని స్వాతిస్కూల్‌లో 2009–10 విద్యా సంవత్సరం పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పాఠశాలలో ఈ కార్యక్రమం కనుల పండువగా జరిగింది. ఎక్కడెక్కడో వివిధ హోదాల్లో స్థిరపడిన వారంతా ఒకచోట చేరి గత అనుభవాలు నెమరు వేసుకున్నారు. 14 సంవత్సరాల తర్వాత కలుసుకున్న వారంతా రోజంతా ఆటపాటలతో ఎంతో సంతోషంగా గడిపారు. అనంతరం స్వాతి స్కూల్ వ్యవస్థాపకుడు మల్లెల రవి చంద్ర, మల్లెల స్వప్నకుమారి, గురువులు ఇందిర, రాధిక, ప్రసన్న కుమారి, అంజనీ కుమార్, సర్వేశ్వరరావు, భవాని, విజయలక్ష్మిని పూర్వ విద్యార్థులు సత్కరించి వారి ఆశీస్సులు అందుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సయ్యద్ నుమాన్, బి. సాయిరాం, కే.వెంకటేష్, జోష్న, లాల్‌సింగ్, భవాని, హిమజ, శిరీష, ప్రేమ శైలజ, ఎన్.శ్రీనివాస్, డి.ప్రశాంత్, పి.ప్రశాంత్, టి.నాగశివప్రసాద్, దుర్గాప్రసాద్, రామకృష్ణ, బార్గవ్, రవి తేజ, ఈ.రాకేష్ పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులకు సన్మానం



కార్యదర్శులను సన్మానిస్తున్న మాజీ సర్పంచులు, గ్రామస్తులు

టేకులపల్లి, ఆగస్టు 11: ఇటీవల బదిలీపై వెళ్లిన పంచాయతీ కార్యదర్శులను మాజీ సర్పంచులు, గ్రామస్తులు. ఆదివారం సన్మానించారు. మండలంలోని ఉమ్మడి గంగారం పంచాయతీలు అయిన గంగారం, మేల్లమడుగు, చింతోనిచెలక గ్రామ పంచాయతీల కార్యదర్శులుగా పని చేసి బదిలీపై వెళ్లిన ముగ్గురిని గంగారం పంచాయతీ కార్యాలయంలో మాజీ సర్పంచ్ పాయం సమ్మయ్య ఆధ్వర్యంలో పంచాయితీ కార్యదర్శులు శ్రీహరి, దీప్తి, రాజును సన్మానించారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హమాలీకాలనీలో కొండచిలువ



కొండచిలువను పట్టి చూపిస్తున్న స్నేక్ క్యాచర్

పాల్వంచ, ఆగస్టు 11 : పాల్వంచ పట్టణంలోని హమాలీకాలనీలో శనివారం కొండచిలువ హల్‌చల్ చేసింది. భయాందోళనకు గురైన స్థానికులు స్నేక్‌క్యాచర్ సంగయ్యకు సమాచారం అందించారు. వెంటనే సంగయ్య అక్కడికి చేరుకొని 10 అడుగుల కొండ చిలువను చాకచక్యంగా పట్టుకొని మైలారం అడవిలో వదిలి పెట్టాడు. దీంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

# ముత్యాలమ్మ తల్లికి భక్తిశ్రద్ధలతో బోనాలు



చంద్రుగొండ: తిప్పనపల్లిలో బోనాలతో వస్తున్న మహిళలు,



టేకులపల్లి: బోనాలతో మహిళలు



పాల్వంచ: పూజల్లో పాల్గొన్న భక్తులు

చంద్రుగొండ, ఆగస్టు 11: శ్రావణమాసాన్ని పురస్కరించుకుని మండలంలోని తిప్పనపల్లి గ్రామంలో ఆదివారం ముత్యాలమ్మకు భక్తులు బోనాలు సమర్పించారు. ఉదయం పుణ్యస్నానాలు ఆచరించి, గ్రామంలోని ప్రతి ఇంటి నుంచి మహిళలు, యువతులు బోనాలతో బయలు దేరి గ్రామ శివారులోని ముత్యాలమ్మ దేవతా విగ్రహం వద్ద మొక్కులు చెల్లించారు.

**మర్కోడులో..**

ఆళ్లపల్లి, ఆగస్టు 11: మండలంలోని మర్కోడు గ్రామంలో ఆదివారం మహిళలు ముత్యాలమ్మకు బోనాలు సమర్పించారు. మహిళలు బోనాలతో ప్రదర్శనగా వెళ్లి గ్రామ శివారులోని ముత్యాలమ్మకు మొక్కులు చెల్లించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు తాళ్ళపల్లి వెంకన్న గౌడ్, యాసారపు బాబు గౌడ్, తాళ్ళపల్లి సాయన్న గౌడ్, కృష్ణహరి గౌడ్, తాళ్ళపల్లి రాంమూర్తి, తాళ్ళపల్లి నాగేష్, రణం నారాయణ, సతీష్, మలికార్జున్, రవికుమార్, కోటేష్, నవీన్, చీరంజీవి, శేఖర్ పాల్గొన్నారు.



పాల్వంచ రూరల్: అమ్మవారికి బోనాలు సమర్పిస్తున్న భక్తులు

**బొమ్మనపల్లిలో..**

టేకులపల్లి, ఆగస్టు 11: మండలంలోని బొమ్మనపల్లి గ్రామంలో ముత్యాలమ్మకు మహిళలు ఆదివారం బోనాలు సమర్పించారు. గ్రామంలో ప్రజలందరూ మంచిగా ఉండాలని, వర్షాలు బాగా కురిసి పంటలు పండాలని ముత్యాలమ్మ తల్లికి వేడుకున్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

**పాల్వంచ/ పాల్వంచ రూరల్‌లో..**

పాల్వంచ/ పాల్వంచ రూరల్, ఆగస్టు 11 : పాల్వంచ పట్టణం గాంధీనగర్ 5వ వార్డులో పెద్దపాల చెట్టు కింద ఉన్న ముత్యాలమ్మ తల్లి ఆలయంలో శ్రావణమాసం సందర్భంగా ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి పంచామృత అభిషేకం, శ్రీలలిత సహస్రనామం, త్రిషతి, ఖడ్గమాల, కుంకుమార్చన, మహానివేదన, తీర్థప్రసాద వితరణ జరిగాయి. పాండురంగాపురంతండా గ్రామంలోని ముత్యాలమ్మ తల్లికి ఆదివారం గ్రామస్తులు బోనాలు సమర్పించారు. మండలంలోని పెద్దమ్మతల్లి ఆలయంలో భక్తులు సందడి చేశారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.

## వెంగళ రావు ప్రాజెక్టు అలుగును వెంటనే నిర్మించాలి



తెగిన అలుగును పరిశీలిస్తున్న నాయకులు

చంద్రుగొండ, ఆగస్టు 11: చంద్రుగొండ రైతుల ప్రధాన సాగునీటి ప్రాజెక్టు అయిన వెంగళరావు ప్రాజెక్టు అలుగును వెంటనే పునఃనిర్మించాలని బీజేపీ మండల అధ్యక్షుడు బోగి కృష్ణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. ఆదివారం అలుగు తెగిన ప్రదేశాన్ని నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ.. ప్రాజెక్టు అలుగు తెగి రెండేండ్లు అవుతున్న అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. ఆయకట్టు సాగు మూడు వేల ఎకరాలు ఉందని, అధికారులకు కనీసం చీమకుట్టినట్లు కూడ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆయన వెంటన బిజేపి నాయకులు గుగులోత్ శ్రీనివాస్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మణుగూరు టౌన్, ఆగస్టు 11: సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన రూ.7.75లక్షల చెక్కులను ఆళ్లపలి, పినపాక, కరకగూడెం, బూర్గంపహాడ్ మండలాలకు చెందిన ల బ్ధిదారులకు మణుగూరులోని ప్రజాభవన్‌లో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదివా రం పంపిణీ చేశారు. పిరినాకి నవీన్, సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ పాల్గొన్నారు.

## విద్యార్థి మృతికి కారణమైన వారిని శిక్షించాలి

గుండాల, ఆగస్టు 11: భద్రాచలం డివిజన్ పరిధిలోని కొత్తపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాలలో 8వ తరగతి చదువుచున్న విద్యార్థి మృతికి కారణమైన పాఠశాల హెచ్ఎం, డీడీని సస్పెండ్ చేయాలని పీడీఎస్‌యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇర్ప రాజేష్ డిమాండ్ చేశారు. ఆదివారం గుండాలలో విలేకరులతో మాట్లాడారు. నలుగురు విద్యార్థులు ఎటువంటి సమాచారం లేకుండా ఆశ్రమ పాఠశాల నుంచి బయటకు ఎలా వచ్చారని ప్రశ్నించారు. మరణించిన విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఏటీడీపీవో చౌరవ తీసుకొని విద్యార్థి మరణానికి కారణమైన హెచ్ఎం, డీడీలను సస్పెండ్ చేయాలని కోరారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## 'రోటరీ' సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పాయం

సారపాక, ఆగస్టు 11: ఐటీసీ అనుబంధ రోటరీక్లబ్ ఆఫ్ ఇన్ భద్ర, రోటరాక్ట్ క్లబ్‌లు సంయుక్తంగా చేస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం తాళ్లగొమ్మూరు, కోయగూడెం గ్రామాల ప్రజల క్లబ్‌ల ఆధ్వర్యంలో రైతువేదికలో ఏర్పాటు చేసిన వైద్యశిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. వైద్యచికిత్సలు చేయించుకున్న వారికి ఆయన మందులు అందజేశారు. 305మందికి ఐటీసీ వైద్యులు విజయ్ కుమార్, నిఖిల్, అమృతలు వైద్యపరీక్షలు చేశారు. కార్యక్రమంలో సొసైటీ మాజీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ఉప సర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ఐటీసీ హెచ్ఆర్ హెడ్ శ్యామ్‌కిరణ్, అడ్మిన్ మేనేజర్ చెంగల్‌రావు, రోటరీక్లబ్ ఆఫ్ ఇన్ భద్ర అధ్యక్ష, కార్యదర్శులు డీవీఎం.నాయుడు, సాయిరామ్, రోటరాక్ట్ అధ్యక్ష, కార్యదర్శులు అరవిందన్, చైత న్య, ఈవో మహేష్, కార్యదర్శి తలగాని మురళి పాల్గొన్నారు.

## 'ఎస్సై రాముపై వచ్చినవి కుట్రపూరిత ఆరోపణలు కావు'



మాట్లాడుతున్న హైకోర్టు న్యాయవాది లక్ష్మారెడ్డి

పాల్వంచ, ఆగస్టు 11: పాల్వంచ టౌన్ ఎస్సైగా పని చేస్తూ గత నెల 25న ఏసీబీకి పట్టుబడిన బాణాల రాముపై వచ్చినవి కుట్రపూరిత ఆరోపణలేమీ కావని హైకోర్టు న్యాయవాది లక్ష్మారెడ్డి అన్నారు. రాము చాలా గొప్పవాడని, ఉద్దేశపూర్వకంగానే అతడిని ఏసీబీ కేసులో ఇరికించామని అతడి అనుచరులు సోషల్‌మీడియాలో చేస్తున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవమూ లేదన్నారు. పాల్వంచ ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సై పోస్టును అడ్డుపెట్టుకొని అతడు ఎలాంటి అక్రమాలకు పాల్పడారో, ఇంకా ఎన్ని చట్టవ్యతిరేక పనులు చేశారో తెలిపేలా తమ వద్ద అన్ని ఆధారాలు ఉన్నాయని వివరించారు. ఏసీబీ, ఉన్నతాధికారులు అన్ని అంశాలనూ విచారించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఆపరేటర్లను విస్మరిస్తే ఏరియా అభ్యున్నతికి ప్రమాదం



మాట్లాడుతున్న టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి

మణుగూరు టౌన్, ఆగస్టు 11: ఎన్నడూ లేని విధంగా 1486 ఎంఎం మి.మీ వర్షపాతం నమోదు అయినప్పటికీ 106శాతం ఉత్పత్తి సాధించి ఏరియాను అగ్రభాగాన నిలిపిన కార్మికులను ప్రోత్సహించాల్సిన అధికారులు ఆదివారం పేడేలు తగ్గించి ఆపరేటర్ల కడుపు కొట్టడం సరికాదని టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి అన్నారు. ఆదివారం మణుగూరులో ఆయన మాట్లాడుతూ.. ఏరియా లక్ష్య సాధనలో పనిచేస్తున్న ఓసీ–2 ఆపరేటర్లు పేడేలు అదించే విషయంలో అధికారులు వివక్ష చూపి ఒంటెద్దు పోకడ వల్ల ఆదివారం మొదటి, రెండో ఆపరేషన్ సైడ్ ఆపరేటర్లు పేడేలు బహిష్కరించి విధులకు హాజరుకాలేదు. అధికారుల నిర్ణయాల వల్ల ఇలాంటి విఘాతం ఏర్పడిందని ఇలాంటి దురదృష్టకర సంఘటనల వల్ల ఏరియాకు చెడ్డపేరు రావడమే కాకుండా ఆ ప్రభావం రానున్న రోజుల్లో ఉత్పత్తి, ఉత్పాదకతపై మరింత పడి సంస్థ నష్టపోయే ప్రమాదం ఉందని తెలిపారు. ప్రతిషిఫ్ట్‌కు ఆపరేటర్‌కు 70శాతం పేడేలు కల్పించే నిబంధన ఉన్నప్పటికీ ఆ నిబంధనలకు అధికారులు తూట్లు పొడిచి ఉన్నతాధికారుల వద్ద మెప్పు పొందడం కోసం వర్షం సాకు చూపుతున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు బంగారి పవన్‌కుమార్, రామచారి, ఇజ్రాయిల్, మునిగెల నాగేశ్వరరావు, మస్తాన్, రాజ్‌కుమార్, శ్రీనివాస్, రమేశ్, వినయ్‌కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్య నిత్యకల్యాణం



కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

బూర్గంపహాడ్, ఆగస్టు 11: భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో ఆదివారం అంతరాలయంలో మూలవరులకు 108 స్వర్ణపుష్పాలతో అర్చకులు అర్చన అర్చకులు జరిపారు. అంతరాలయంలోని ధృవమూర్తులకు ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామి వారికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యపూజలు జరిపారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణమూర్తులను ప్రాకార మండపానికి తీసుకొచ్చి నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న 60 జంటలకు స్వామివారి ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

**నిత్యాన్నదానానికి వితరణ**



ఆలయ అధికారులకు చెక్కు అందజేస్తున్న దాతలు సునీల్, దుర్గేశ్, రాధాదేవి

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో నిత్యాన్నదానానికి రంగారెడ్డి మణికొండ జిల్లాకు చెందిన దాతలు కే సునీల్ దుర్గేశ్, రాధాదేవి దంపతులు ఆదివారం ఆలయ అధికారులకు రూ.50వేలు అందజేశారు. దాతలకు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి రామయ్య ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు. కార్యక్రమంలో అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నారచీరెల ప్రాంతంలో భక్తుల సందడి



నారచీరెల ప్రాంతంలో భక్తులు

పర్ణశాల, ఆగస్టు 11: నెల రోజులుగా కురిసిన వర్షాలకు ప్రముఖ పుణ్యక్షేత్రమైన పర్ణశాలలోని నారచీరెల ప్రాంతం సీత వాగులో పూర్తిగా మునిగింది. వర్షాలు తగ్గడంతో సీత వాగు తగ్గి నారచీరెల ప్రాంతం నీటి ముంపు నుంచి బయటపడింది. ఆ ప్రాంత చుట్టుపక్కల శుభ్రపర్చి భక్తులకు అధికారులు అనుమతించారు.

## చికిత్స పొందుతూ యువకుడు మృతి



సాయిశ్యామ్ (ఫైల్)

అశ్వారావుపేట టౌన్, ఆగస్టు 11: యువకుడు పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన ఆదివారం పట్టణంలో చోటు చేసుకున్నది. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని చిన్నంశెట్టి బజార్‌కు చెందిన బూదూరు సాయిశ్యామ్ (20) ఏపని చేయకుండా ఖాళీగా ఉంటుండడంతో పనిచేసుకోవాలని తల్లిదండ్రులు, అన్నయ్యలు మందలించారు. దీంతో మనస్థాపానికి గురైన యువకుడు మూడు రోజులు క్రితం పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా ప్రథమచికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం ఖమ్మంలోని ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతున్న సాయిశ్యామ్ మృతి చెందాడు. ఈ విషయమై ఎస్సై శివరామకృష్ణను వివరాలు అడగగా ఎటువంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

## నాటుసారా పట్టివేత



నాటుసారా తరలిస్తున్న వ్యక్తులతో ఎక్సైజ్ సిబ్బంది

పినపాక, ఆగస్టు 11: మండలంలోని ఈ బయ్యారం క్రాస్‌రోడ్‌లో ఆదివారం ఎక్సైజ్ పోలీసులు చేపట్టిన తనిఖీల్లో ఆరు లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకుని ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. మణుగూరు ఎక్సైజ్ రాజిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఈ బయ్యారం క్రాస్‌రోడ్‌లో తనిఖీలు నిర్వహిస్తుండగా ఆదివాసీ గ్రామం టేకులగూడేనికి చెందిన అడమయ్య, బద్రు ద్విచక్రవాహనంపై నాటుసారాను తరలిస్తుండగా పట్టుకున్నామన్నారు. ఎక్సైజ్ సిబ్బంది శ్రీను, ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.

## బస్ స్టాప్ వద్ద గుంతలు.. ఇబ్బంది పడుతున్న ప్రజలు..



బోడు రోడ్డు సెంటర్ బస్‌స్టాప్ వద్ద ఇరువైపులా నిలిచిన నీరు

టేకులపల్లి, ఆగస్టు 11: బస్ స్టాప్ వద్ద గుంతలతో.. వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందుల పడుతున్నారు. మండల కేంద్రంలోని బోడు రోడ్డు సెంటర్ ఇల్లెందు కొత్తగూడెం ప్రధాన రహదారి, కోయగూడెం ఓసి నుంచి బొగ్గు లారీలు, టిప్పర్లు రాకతో బోడు రోడ్ సెంటర్ వీపరీతమైన రద్దీగా ఉంటుంది. రోడ్డుకు ఇరువైపులా నీటి నిల్వలు, పెద్ద గుంతలు ఉండడంతో బస్ స్టాప్ వద్దకు వచ్చిన ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. ఇకనైనా బోడు రోడ్ సెంటర్‌లో నీటి నిల్వలు, గుంతలు లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

**ప్రకటన**

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **పాల్వంచ బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **గైగొండ్ల శివప్రసాద్, S/o: మల్లయ్య, వయస్సు** : 34 సం॥లు, **వృత్తి** : వ్యాపారం, **నివాసం** : ఇ.నెం. 18–1–55, బొల్లోరుగూడెం, పాల్వంచ పట్టణం, పాల్వంచ మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నాక్లయింటు బాధ్యులు కారు.

**షెడ్యూలు ఆస్తి :** జిల్లా రిజిస్ట్రారు ఖమ్మం, సబ్ రిజిస్ట్రారు వారి యిలాఖా కొత్తగూడెం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, పాల్వంచ మున్సిపల్ పరిధిలో చేరిన, పాల్వంచ పట్టణ, ప్రశాంతినగర్ కాలనీ యందు (Near H.No. 30–2–10) నేను మీకు విక్రయించిన సర్వే నెం. 585/ఇ మరియు సర్వే నెం. 584/ఈ మింజుమలె ఖాళీ నివేశన స్థలము మొత్తం వైశాల్యం. 528.66 చ॥గ॥ /442.02 చ॥మీ॥, **డాక్యుమెంట్ నెం. : 5707/2021** సదరు ఆస్తికి హద్దులు : **తూర్పు** : 25'.0'' అడుగుల వెడల్పు గల రోడ్డు, **పడమర** : 25'.0'' అడుగుల వెడల్పు గల రోడ్డు, **ఉత్తరం** : రామోజి మరియు సూరి గార్ల ప్లాటు, **దక్షిణం** : KTPS వారి ప్రహరి గోడ.

**పలివెల గణేష్ బాబు,** అడ్వకేట్, కొత్తగూడెం.
సెల్ : 9849246278

## నేడు భద్రాద్రికి రాష్ట్ర మంత్రులు...

బూర్గంపహాడ్, ఆగస్టు 11: ఉమ్మడి జిల్లా పర్యటనలో భాగంగా రాష్ట్ర మంత్రులు సోమవారం మధ్యాహ్నం భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామివారిని దర్శించుకోనున్నారు. ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎక్సైజ్, ప్రొహిబిషన్ శాఖామంత్రి జూపల్లి కృష్ణారావు, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మధ్యాహ్నం 1.30 గంటలకు స్వామిని దర్శించుకుంటారు. అనంతరం ఆలయ అభివృద్ధి పనులపై దేవస్థానం అధికారులతో చర్చించి ఆలయంలో చేపట్టిన ప్రసాద్ స్కీం, వివిధ అభివృద్ధి పనులను తెలుసుకుంటారు.

## నేడు గిరిజన దర్బార్

బూర్గంపహాడ్, ఆగస్టు 11: భద్రాచలంలోని ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం 10.30 గంటలకు జరిగే గిరిజన దర్బార్‌కు అన్ని శాఖల యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని భద్రాచలం ఐటీడీఏ పీవో బీ రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజన ప్రజలు వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖిత పూర్వకంగా ఫిర్యాదులు అందజేయాలన్నారు.

# యాదవులు అన్ని రంగాల్లో రాణించాలి

### డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం



మాట్లాడుతున్న డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం

ఇల్లెందు రూరల్, ఆగస్టు 11: యాదవులు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని యాదవ సంఘం నాయకుడు, డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం యాదవులకు పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని మార్కెట్ యార్డు ఆవరణలో జరిగిన యాదవుల చైతన్య సదస్సులో మాట్లాడారు. యాదవులు తమ పిల్లలకు ఉన్నత విద్యను అందిస్తే సమాజంలో చైతన్యవంతులు అవుతారని అన్నారు. పట్టణంలోని యాదవ సంఘం కార్యాలయం భవనానికి నిధులు మంజూరు అయ్యాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఇల్లెందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, నాగ సీతారాములు, నాగరాజు యాదవ్, మెట్టల కృష్ణ, పెద్దపోయిన ఉమాశంకర్, మేకల మల్లేశ్, సుంకర బోయిన సత్యనారాయణ, భయ్యా, వరప్రసాద్, జడల వాణి, వరలక్ష్మి, సర్వేశ్వరరావు, వేణు, గుగ్గిల యాదగిరి, నూకల మురళి, పెరుగు కోటేశ్వరరావు, వజ్రములు, మద్ది మల్లేశ్, వంగూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## దేశభక్తి గేయంపై ప్రదర్శన



సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు

పాల్వంచ, ఆగస్టు 11 : త్రిశూల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డులో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన మహిళలు ప్రతిభ కనబర్చారు. ఆదివారం పాల్వంచ పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో గ్లోబల్ టాలెంటెడ్ లేడీస్ అండ్ కిడ్స్ ఒరిజినల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అద్భుత ప్రదర్శన నిర్వహించారు. జిల్లా నుంచి వంద మంది మహిళలు పాల్గొని దేశభక్తి గేయంపై ప్రదర్శన ఇచ్చారు. డాక్టర్ పెండ్యాల రోజాలక్ష్మి, చలువాది ప్రకాష్, తాటికొండ సురేష్‌బాబు, శ్రీనివాస్, మౌనిక, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ఢీ కొని వ్యక్తి మృతి

అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 11: ట్రాక్టర్, ద్విచక్ర వాహనం ఎదురెదురుగా ఢీ కొని ఒక వ్యక్తి మృతి చెందిన ఘటన ఆదివారం మండలంలోని వినాయకపురంలో చోటుచేసుకున్నది. ఏపీలోని ఏలూ రు జిల్లా కుక్కునూరు మండలం రాయిగొమ్ము (మారేడుబాక) గ్రా మానికి చెందిన ఘంటశాల శ్రీను (42), చింతా రమణమూర్తి ద్విచక్రవాహనం పై వినాయకపురంలోని చిలకలగండి ముత్యాలమ్మ గుడి వద్ద వంట చేసేందుకు వచ్చారు. పనులు పూర్తయిన తర్వాత తిరిగి ఇంటికెళ్తుతుండగా వినాయకపురం గ్రామంలోని పెట్రోల్ బాంక్ వద్ద ట్రాక్టర్ ఢీ కొని శ్రీను అక్కడక్కడే మృతి చెందాడు. రమణమూర్తికి తీవ్రగాయాలయ్యాయి. అశ్వారావుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

**యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్**

**వేలం కోసం బహిరంగ ప్రకటన**
**తాకట్టు బంగారు ఆభరణాల ఆస్తుల ఇ–వేలం కోసం బహిరంగ ప్రకటన**

దిగువ ఖాతాలలో తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలాన్ని దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద యాక్సిస్ బ్యాంక్ నిర్వహించుటకు ప్రతిపాదించిందని నిర్దేశిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.
దిగువ తెలిపిన రుణగ్రహీతలు సెక్యూరిటి నిమిత్తం బ్యాంక్ పేరున బంగారు ఆభరణాలు (బంగారు రుణ సౌకర్యం) తాకట్టుపై యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సదుపాయాలను వినియోగించుకున్నారు. వినియోగించుకున్న బంగారు రుణ సౌకర్యం నిమిత్తం తమ బకాయి మొత్తాలను చెల్లించాల్సిందిగా రుణగ్రహీతలు/హామీదార్లను కోరుతూ రుణగ్రహీతలకు/హామీదార్లకు డిమాండ్ నోటీస్‌లు జారీ చేశారు. అయితే రుణగ్రహీతలు/ హామీదార్లు బకాయి రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున తాకట్టు ఇన్‌వోక్ చేయుట బ్యాంక్‌కు తప్పనిసరి అయింది మరియు ఆస్తి షెడ్యూల్‌లో మరింతగా వివరించిన తాకట్టు బంగారు ఆభరణాలను '' ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే మరియు రీకోర్స్ పద్ధతి లేని విధంగా'' తేది: **22 ఆగస్టు 2024**న మ. **12.30** గం. నుండి మ. **3.30** గం. మధ్య (ఇ–వేలం సమయం) ఇ–వేలం అమ్మకం నిర్వహించుటకు ప్రతిపాదించబడినది.

**రుణగ్రహీతలు & బకాయి మొత్తం వివరాలు:**

| క్ర.సం. | బ్రాంచ్ పేరు | రుణ A/c నం. | వినియోగదారు పేరు | బకాయి మొత్తం | డిమాండ్ నోటీస్ తేది | స్థూల బరువు | నికర బరువు |
|---|---|---|---|---|---|---|---|
| 1 | ఖమ్మం | xxxxxxxxxxx7423 | గుమడెల్లి నాగేశ్వర రావు | 476314 | 07-జూన్-24 | 117.5 | 103 |
| 2 | సత్తుపల్లి | xxxxxxxxxxx1913 | షేక్ హుస్సేన్ | 84618 | 07-జూన్-24 | 19.3 | 18.7 |
| 3 | సత్తుపల్లి | xxxxxxxxxxx4384 | నందిపాటి నాగబాబు | 137718 | 22-జూన్-24 | 29.9 | 28.9 |
| 4 | కొత్తగూడెం | xxxxxxxxxxx0162 | గాంధి భుక్యా | 82482 | 22-జూన్-24 | 24.5 | 23.2 |
| 5 | పాల్వంచ TG | xxxxxxxxxxx1916 | షేక్ మక్తున్ | 98855 | 07-జూన్-24 | 22.64 | 21.6 |

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా ఖాతాను తొలగించుటకు/ వేలం తేదీని మార్చుటకు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్‌కు అథారిటీ కలదు. వేలం ఆన్‌లైన్‌లో **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)లో మ. **12.30** గం. నుండి మ.**3.30** గం. మధ్య (సమయం) నిర్వహించబడును.
సవివరమైన నియమ నిబంధనల కొరకు వెబ్‌సైట్ **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)కు లాగిన్ కావలెను.

**అధీకృత అధికారి,యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్**

